www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం

# అనంతపురం - శ్రీ సత్యసాయి జిల్లా

## విజయాలకు పొంగిపోడు.. అపజయాలకు కుంగిపోడు

- చంద్రబాబు అంటేనే స్థిరత్వం, నిలకడ, ఉక్కు సంకల్పం
- సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత
- తిరుమలదేవర దేవస్థానంలో చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు
- మనవడు పరిటాల రవీంద్ర, మనవరాలు పరిటాల అమైరాతో కలసి కేక్ కట్ చేసిన సునీత
- చంద్రబాబు చిత్రపటాన్ని ముద్దాడిన పరిటాల రవీంద్ర, అమైరా
- రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు





అనంతపురం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
విజయాలకు పొంగిపోకుండా.. అపజయాలకు కుంగిపోకుండా 47ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకల్ని రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆరు మండలాల్లో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అన్ని చోట్లా ఆలయాల్లో పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామగిరి మండలం తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడే కార్యకర్తలు, నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆతర్వాత అనంతపురంలోని తన నివాసంలో తన మనవుడు జూనియర్ పరిటాల రవీంద్ర, మనుమరాలు పరిటాల అమైరా రవీంద్రతో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పరిటాల రవీంద్ర, అమైరా ఇద్దరూ కేక్ కట్ చేశారు. అనంతరం చంద్రబాబు చిత్రపటాన్ని ముద్దాడారు. ఇది చూసిన ఎమ్మెల్యే సునీత వారితో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు ఎన్టీఆర్ వలనే మేము రాజకీయాల్లోకి వచ్చామని.. పరిటాల రవి మరణం తర్వాత ఒక తండ్రిగా మమ్మల్ని వెన్నంటే ఉండి నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ఆయనలాంటి నాయకుడు.. దేశంలో మరెవరూ లేరన్నారు. క్రమశిక్షణ, అంకిత భావం, ముందు చూపు ఉన్న నాయకుడు చంద్రబాబు అని.. ఆయన జీవితంలో ఎన్నో సంక్షోభాలను చాలా ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. గత 20ఏళ్లలో పార్టీ ఎదుర్కొన్న కష్టాలు చూసి అసలు టీడీపీ ఉంటుందా అని చాలా మంది సందేహపడ్డారని..కానీ ఆయన మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి.. ఇదే టీడీపీ సత్తా అని నిరూపించారన్నారు. అలాంటి వ్యక్తి నాయకత్వంలో మేము నడుస్తున్నందుకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి

- వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన కిరణ్ కుమార్ కు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఆదివారం పెద్ద ఎత్తున యువకులతో వైయస్సార్ సీపీ జిల్లా




అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు



అమడగూరు,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
అమడగూరుమండలం,ప్రజల ఆశాజ్యోతి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గదర్శకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అమడగూరు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో అనుభవజ్ఞుడైనా సమర్థవంతమైన నాయకత్వం లక్షణాల్లో కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉండటం తెలుగు ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు అప్పట్లో ఉన్న ఆంధ్రప్రదేశ్, ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని దానికి ముఖ్య కారణం పారదర్శకుడు అభివృద్ధి కారకుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలలో కన్నా స్వర్ణాంధ్ర ఏపీ 2024 డివిజన్ సకారం కావాలని కోట్లాదిమంది తెలుగు ప్రజల మధ్య మరెన్నో పుట్టినరోజు వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు మరియు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో రోగులకు వృద్ధులకు బ్రెడ్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలే నాయక్, టైలర్ రామాంజులు, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ సీనియర్ నాయకులు రాజారెడ్డి సుధాకర్ రెడ్డి కుమార్ రెడ్డి రామచంద్రారెడ్డి వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు వలిపి కిష్టప్ప డి కృష్ణారెడ్డి, మామిడి మాకులపల్లి రాజారెడ్డి,వల్లి పి రామచంద్ర , వెంకటరమణ నాయక్, మధుసూదన్,తిరుపాల్ డీలర్లు ఈశ్వరప్ప రాజారెడ్డి వార్త రమణ, అంజి శ్రీనివాసులు మహబూబ్ బాషా అబ్దుల్ రహూల్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉప్పుతోల రంగప్ప పేరవాండ్లపల్లి కిష్టప్ప రంగప్ప నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## 80 లక్షల టర్నోవర్ తో మున్సిపల్ టీచర్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పనిచేస్తోంది

- సంఘం అధ్యక్షులు సానే రవీంద్రారెడ్డి

ధర్మవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
80 లక్షల టర్నోవర్తో మున్సిపల్ టీచర్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పనిచేస్తుందని ఆ సంఘం అధ్యక్షులు సానే రవీంద్రారెడ్డి, కార్యదర్శి రామకృష్ణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ సర్వ సభ్య సమావేశమును నిర్వహించడం జరిగిందని, 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశంలో వారి విషయాలను కూడా చర్చించడం జరిగిందని తెలిపారు. ఆనాడు 500 రూపాయల రుణ సౌకర్యముతో మొదలై నేడు మూడు లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తూ మున్సిపాలి టీచర్స్ కు 50 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ సంఘం అభివృద్ధికి అందరూ పాటుపడాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులందరికీ బ్యాగులను బహుమతిగా అందజేశారు. తదుపరి ఇంత ఇంతవరకు సంఘానికి అకౌంటెంట్గా పని చేసిన పార్థసారథి




ను సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, అమానుల్లా, రాంప్రసాద్, అంజి నాయక్, సాయి గణేష్, హెడ్మాస్టర్లు రాంప్రసాద్, లక్ష్మి నారాయణ రెడ్డి తదితర మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ం 75 వ జన్మదిన వేడుకలు



మడకశిర,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
మడకశిర పట్టణ కేంద్రం నందు ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సృష్టికర్త దార్శనిక విజనరీ లీడర్ రాజధాని స్వాప్నికుడు, ఆంధ్రుల ఆత్మగౌరవం భావితరాల స్ఫూర్తి 75 ఏళ్ల నవ యువకుడు నారా చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న, తనయుడు డాక్టర్. సునీల్ కుమార్ వీరు అన్నారు. వీరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నుండి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా హంద్రీనీవా తెలుగు గంగా సోమశిల పట్టిసీమ వెలుగోడు పోలవరం లాంటి ప్రాజెక్టు సాధనలో చంద్రబాబు ముందు ఉంటారని అన్నారు. ఐటీ పారిశ్రామిక, ప్రగతి ఉపాధి అవకాశాల్లో, ప్రపంచ పటంలో ఎక్కడికిపోయినా తెలుగుజాతి కనిపిస్తుంది అంటే అది కారణం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజన సంక్షేమంలో అదేవిధంగా విభజిత ఆంధ్రప్రదేశ్లో అమరావతి రాజధాని సాధనలో ఉన్న స్వాప్నికుడు తపస్వి మన ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి నాయకత్వంలో పని చేస్తున్నందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా గర్వం నాకు ఉందని అన్నారు. అదేవిధంగా మరోసారి ఆదర్శనిక విజనరీ ముఖ్యమంత్రికి మా హృదయపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమి రుణం తీర్చుకుంటున్న జననాయకుడు చంద్రబాబు

- ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన సందర్భంగా టిడిపి మహిళా నాయకురాలు చరిత ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
జన్మభూమి ఋణం తీర్చుకుంటున్న జననాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగు మహిళా నాయకురాలు చరిత పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఒకటవ రోడ్డు నందు టిడిపి మహిళా నాయకురాలు చరిత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 1వ రోడ్డు నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కేక్ కట్ చేసి, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పేదలకు దుస్తులు పంపిణీ చేసిన మహిళా నాయకురాలు చరితను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు చరిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. దేశంలో మహిళలకు



ప్రాధాన్యతను ఇచ్చే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో తనలాంటి యువత రాజకీయాలపై ఆసక్తి చూపిస్తూన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి శ్రీనివాస్ చౌదరి, నరేంద్ర చౌదరి, పరమేశ్వర్, మూర్తి, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో హీరోయిన్ సుమయ రెడ్డి సందడి

అనంతపురం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
'డియర్ ఉమ' సినిమా హీరోయిన్, నిర్మాత సుమయ రెడ్డి అనంతపురం నగరంలో సందడి చేశారు. డియర్ ఉమ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఆమె నగరంలోని గంగా గౌరి కాంప్లెక్స్ లో డియర్ ఉమ సినిమాను తిలకించారు. అనంతరం సుమయ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను పుట్టి పెరిగిన ఊర్లో..తన సినిమా ప్రమోషన్స్ కోసం రావడం చాలా




ఆనందంగా ఉందని అన్నారు. సినిమా ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు. నేటి సమాజంలో ఉచిత విద్యా వైద్యం అన్నది..ఒక నినాదంగా మారింది తప్పా.. ఆచరణలో మాత్రం పాలకులు ఆమడదూరంలో ఉన్నారని చెప్పారు. విద్యా వైద్యం ఉచితంగా ఎలా అందించవచ్చో అనే అంశాన్ని సినిమాలో చూపించామని సుమయ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సినిమా సిబ్బంది, థియేటర్ యాజమాన్యం పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు..




తాడిపత్రి,ఏప్రెల్20.అక్షర టైమ్స్:-
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను జెసి అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెసి నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప దార్శనికుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజల సేవే ఆయనకు పరమాధిక్యమని పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే విధానాలే వారి లక్ష్యమని అన్నారు. వారి అనుభవం, విజన్తో ఆంధ్రప్రదేశ్ను నిర్మించేందుకు ఆయన కట్టుబడి ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం, టీడీపీ నాయకులు సోమ శేఖర్ నాయకుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూలీలను ప్రమాదకరంగా తీసుకెళ్తున్న 2 వాహనాలు సీజ్



విడపనకల్,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
సరుకు రవాణా చేయాల్సిన వాహనాలలో కూలీలను ప్రమాదకరంగా తీసుకెళ్తున్న రెండు లగేజీ వాహనాలను విడపనకల్లు పోలీసులు జిల్లా సరిహద్దు చెక్ పోస్టు వద్ద సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో ఎస్సై ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు జిల్లా సరిహద్దులో తనిఖీలు చేపట్టారు. కర్నాటక సరిహద్దు గ్రామాల నుండీ ఉరవకొండ పరిసరాలలోని పొలాల్లో పని చేయడం కోసం లగేజీ వాహనంలో కిక్కిరిసిన విధంగా కూలీలను తరలిస్తున్నట్లు ఎస్సై గుర్తించారు. ఈ వాహనంతో పాటు ఉరవకొండ నుండీ కర్నాటకకు అధికంగా కూలీలను తీసికెళ్తున్న ఇంకో వాహనాన్ని గుర్తించి సదరు రెండు వెహికల్స్ లో కూలీలందర్నీ కిందకు దింపి ప్రయాణీకుల ఆటోల్లో వెళ్లమని సూచించారు. రెండు వాహనాలను సీజ్ చేసి గుంతకల్లు ఆర్టీఏ అధికారులకు పంపారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఘనంగా 75 వ జన్మదిన వేడుకలు తెలిపిన

- రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి





బుక్కరాయసముద్రం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఘనంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి పర్వాతనేని శ్రీధర్ చౌదరి , మండల కన్వీనర్ అశోక్ కుమార్ , పొడరాళ్ల రవీంద్ర మరియు ఎస్. నారాయణ స్వామి, లక్ష్మి నారాయణ, కేశన్న, ఎక్స్ ఎంపీపీ ఎస్ కె . వెంకటేష్, మరియు మండల టీడీపీ నాయకులు, పెద్దయేత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకల్లో ఎంపీపీ దాసరి సునీత




బుక్కరాయసముద్రం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
జనహృదయనేత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గృహం వద్ద




జన్మదిన సంబరాల్లో ఎమ్మెల్యే శ్రావణి తో పాల్గొన్న ఎంపీపీ దాసరి సునీత, నారాయణస్వామి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిజెపి నాయకుడు చెన్నా ఆదినారాయణ ఆర్థిక సహాయం



ధర్మవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
పట్టణంలోని 32 వ వార్డు గిర్రాజు కాలనీకి చెందిన చేనేత కార్మికుడు బీరే నాగరాజు బెంగళూరు వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యమంలో గుండెపోటుతో మృతి చెందిన జరిగింది. సమాచారం అందుకున్న బిజెపి పట్టణ అధ్యక్షుడు జింక చంద్రశేఖర్, బిజెపి నాయకుడు చెన్నా ఆదినారాయణ మృతుడు బీరే నాగరాజు ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జింక చంద్రశేఖర్ మాట్లాడుతూ నాగరాజు చేనేత మగ్గం వేస్తూ జీవనం గడిపేవాడని ఆయన మృతి చాలా బాధాకరమని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు చెన్నా ఆదినారాయణ 5000 రూపాయల ఆర్థిక సహాయమును ఆ కుటుంబానికి అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి బిజెపి పార్టీ మంత్రి సత్య కుమార్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగభూషణ, పోతుకుంట రాజు, కేశవ రంగా శీన, వన్నూరప్ప, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు : అగ్నిమాపక అధికారి యు.రాజు



ధర్మవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అగ్నిమాపక ప్రమాదాలు వాటి నివారణ పై పట్టణంలోని పలుచోట్ల అవగాహన కల్పించడం జరిగిందని, అగ్నిమాపక అధికారి యు. రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణ పై ప్రజలందరికీ అవగాహన కల్పించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని వారు స్పష్టం చేశారు.పాఠశాలలు, కళాశాలలు, పెట్రోల్ బంకు, ఇతర ప్రైవేట్ ఇండస్ట్రీల వద్ద అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నివారించే పద్ధతులను డెమో ద్వారా వివరించడం జరిగిందన్నారు.అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఆర్పే విధానం కూడా ప్రదర్శన ద్వారా చూపించడం జరిగింది అన్నారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. చివరి రోజున అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక పరికరముల ప్రదర్శన,వాటిని అగ్ని ప్రమాదంలో విపత్తు సమయములలో ఎలా ఉపయోగించాలి అనే దాని పైన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది , అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పాల్గొన్న టిడిపి నాయకులు



ధర్మవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్ర నాయకులు,పట్టన నాయకులు తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు కలిసి జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడిలో నారా చంద్రబాబు నాయుడు పేరు మీద అర్చన, పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ హాస్పటల్ లో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. తదుపరి అనంతరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. తదుపరి తెలుగు దేశం పార్టీ ఆఫీసు దగ్గర, కదిరి గేట్ దగ్గర, ప్రభుత్వ హాస్పటల్ దగ్గర గల అన్నక్యాటిన్ దగ్గర స్థానిక ప్రజలకు అన్నదానం చేయడం పెద్ద ఎత్తున జరిపించారు.ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు కమతం కాటమయ్య, పని కుమార్ సంధ రాఘవ పరిసే సుధాకర్, మహేష్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప దార్శనికుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజల సేవే ఆయనకు పరమాధిక్యమని పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే విధానాలే వారి లక్ష్యమని అన్నారు. వారి అనుభవం, విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించేందుకు ఆయన కట్టుబడి ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ముక్తకంఠముతో తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు జింక రామాంజనేయులు, మద్దిలేటి, కొత్తపేట ఆది ,నాగురు హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్ ,జింకల రాజన్న, మారుతి స్వామి, బొట్టు కృష్ణ, సాయి కృష్ణ తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వేసవిలో ఉచిత చదరంగం శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోండి : కళాజ్యోతి పాలకవర్గం




ధర్మవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
పట్టణంలోని కళాజ్యోతిలో (డీఎస్పీ కార్యాలయం ఎదురుగా) కళాజ్యోతి సహకారంతో వేసవి ఉచిత చదరంగం (చెస్) శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కళాజ్యోతి చెస్ సంబంధించిన డైరెక్టర్ అండ్ వైస్ ప్రెసిడెంట్ సింగనమల రామకృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వేసవి ఉచిత చదరంగ శిక్షణాలు గత 8 సంవత్సరములుగా కళా జ్యోతి యందు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉచిత శిక్షణ శిబిరం ఈనెల 25వ తేదీ నుండి మే నెల 25 వరకు 30 రోజులు పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ చెస్ నేర్చుకోవడానికి కనీస వయస్సు 8 సంవత్సరాలు నిండి ఉండాలని, 30 రోజుల తర్వాత శిబిరమునకు వచ్చిన క్రీడాకారులకు ఒక చదరంగం టోర్నమెంట్ కూడా నిర్వహించి వారికి బహుమతులు కూడా అందజేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 91770320752 సంప్రదించాలని తెలిపారు.

## ఆదర్శ పార్కులో చలివేంద్రం తో పాటు పలు పానీయాలు పంపిణీ చేస్తాం : బంధనాథం సూర్యప్రకాష్



ధర్మవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
పట్టణంలోని పీఆర్టీ వీధి వద్ద గల ఆదర్శ పార్క్ నందు గత రెండు వారాలుగా చలివేంద్రం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇకనుంచి చలివేంద్రంలో నన్నారి రక్షణ లేదా మజ్జిగ కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ముఖ్య అతిథులుగా విచ్చేసిన బంధనాదం సూర్య ప్రకాష్, భాస్కరయ్య చిన్నప్ప తెలిపారు. అనంతరం చలివేంద్రంలో హిందీ పండిట్ వేణుగోపాల్ ఆచార్యులు, చిన్నప్ప, సూర్య ప్రకాష్, భాస్కరయ్య చేతులమీదుగా నన్నారేని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఆదర్శ సేవా సంఘము, ఆదర్శ గ్రీన్ పార్క్ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేసింది : వామ్ చైర్మన్ ఉర బాబురావు




ధర్మవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట అవకాశం కల్పించిందని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర (వామ్) చైర్మన్ ఉర బాబురావు, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బేగంపేట మంజీరా హాలులో ఏర్పాటుచేసిన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్గా బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్ సతీమణి అంబటి అరుణశ్రీ ఏకగ్రీవంగా ఎంపిక కావడం పట్ల వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ అభినందన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఊర బాబురావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేయడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా మహిళలకు రాష్ట్రంలో ప్రాధాన్యత ఇస్తూ ధర్మవరంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్మన్ అంబటి అరుణశ్రీకు స్థానాన్ని ఇవ్వడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఈ అభినందన సభకు విచ్చేసిన తెలంగాణ ప్రముఖులందరూ కూడా దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వాం బ్రేక్ ఫాస్ట్ టీం ఉపాధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు తో పాటు కూడా అంబటి సతీష్ లు అంబటి అరుణశ్రీని ఘనంగా శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించడం జరిగింది. తదుపరి దంపతులు మాట్లాడుతూ బీజేపీ పార్టీ అభివృద్ధి బాటలో ప్రస్తుతం దేశంలో నడుస్తోందని, బిజెపి పార్టీ కార్యకర్తలకు, నమ్ముకున్న అన్ని వర్గాల వారికి ఎల్లప్పుడూ న్యాయం చేస్తుందని వారు తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తానని అంబటి అరుణశ్రీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోరంట్లలో ఘనంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు



గోరంట్ల,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, బాలకృష్ణ చౌదరి ,నిమ్మల శ్రీధర్, సర్పంచ్ సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచ్ నరేష్, సంజీవని వాటర్ ప్లాంట్ వార్డ్ మెంబర్ నాగరాజు, మాజీ జెడ్పిటిసి సుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్ రాయల్, జిల్లా మైనారిటీ కార్యదర్శి అజ్మతుల్లా, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, వార్డ్ మెంబర్ రామచంద్ర . రామ్మోహన్, డీలర్ త్యాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ భరత్ కుమార్ ,కిషోర్ రాయల్, ఐ టీడీపీ కర్ణ సోముశేఖర్, మ రెడ్డిపల్లి నరసింహులు,చాకలి రామచంద్ర ,రాజీవ్ కాలనీ రమణ ,మాజీ వార్డ్ మెంబర్ లు మల్లికార్జున, నిమ్మల కిష్ట, టైలర్ లక్ష్మీనరసింహ.చంద్రశేఖర్ చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు ,గంగంపల్లి రామస్వామి, షణ్ముఖ, మునిస్వామి నవీన్ . సూరి టెంపో రమేష్. మండల తెలుగుదేశం కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సవిత





గోరంట్ల,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
గోరంట్ల పట్టణ పరిధిలో ఉన్న గుమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రాజగోపాల్ రావు మొన్నటి రోజున అకస్మాత్తుగా చనిపోయారు. ఆదివారం గోరంట్ల మండలంలో మంత్రి సవిత పర్యటించారు ఈ సందర్భంగా కార్యకర్త రాజు గోపాలరావు మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి రాజగోపాల్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతర%శీ% కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ .ఈ కార్యక్రమం లో పచ్చా అశోక్, పచ్చా సోము, గుమ్మయ్యగారిపల్లి కమ్మ వెంకటప్ప, అనుమోలు హరి, ప్రకాష్, వృషభ దేవుడు, చెన్నుపాటి లక్ష్మి నారాయణ గంగమపల్లి, చాంద్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత జనరల్ సర్జరీ వైద్య శిబిరమునకు విశేష స్పందన

– స్పందన హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బషీర్,డాక్టర్ సోనియా



ధర్మవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్, సాయిబాబా గుడి వద్ద గల స్పందన హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత జనరల్ సర్జరీ వైద్య శిబిరమునకు విశేష స్పందనం రావడం జరిగిందని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ నేతాజీ లాప్రోస్కోపిక్ సర్జన్ వారి ఆధ్వర్యంలో 94 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు అందించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశామని వారు తెలిపారు. అదేవిధంగా షుగర్ బీపీ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించామని తెలిపారు. శాస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనుమతి వచ్చిన వారికి పూర్తిగా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉచిత పథకాలు లేని పేద ప్రజలకు రాయితీ ధరలలో ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హెర్నియా, హైడ్రోసిల్, థైరాయిడ్, రొమ్ములో గడ్డలు, అల్సర్, ఫిస్టులా, ఫైల్స్ అపెండిక్స్, గాల్ బ్లాడర్ లో రాళ్లు, శరీరంపై గడ్డలు మొదలైన వాటిని పరీక్షించి చికిత్సలు కూడా అందించడం జరిగింది అని తెలిపారు. అత్యంత నైపుణ్యంతో లాప్రోస్కోపిక్ సర్జరీలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఇటువంటి శిబిరం ఉచితంగా నిర్వహించడం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది దిల్దార్, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా నార చంద్రబాబునాయుడు జన్మదినం వేడుకలు నిర్వహించిన

– టీడీపీ నాయకుడు వై శివారెడ్డి



బుక్కరాయసముద్రం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
బుక్కరాయసముద్రం మండలం బొమ్మలాటపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండార శ్రావణ శ్రీ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా చేసారు చంద్రబాబు నాయుడు ఎప్పుడు ప్రజల సంరక్షణ ప్రజలకోసమే తన జీవితం త్యాగం చేసారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం పరితపిస్తున్న ప్రజా నాయకులు నారా చంద్ర బాబు నాయుడు కి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో శివారెడ్డి, ,నారాయణరెడ్డి,వీరనారప్ప.రాజశేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి మాధవరెడ్డి బాబు గోపాల్ మాదిగ, సుంకన్న మాదిగ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవ దంపతుల మధ్య మన స్పార్తాలు- వరుడు ఆత్మహత్యాయత్నం



ఆత్మహత్యాయత్నం పాల్పడిన పుంజా హరీష్

పామిడి,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
మండల పరిధిలోని కోనేపల్లి గ్రామానికి చెందిన గొల్ల పుంజా హరీష్ కు చంద్ర ప్రభావతికి ఇరువురి అంగీకారంతో పెద్దల సమక్షంలో ఇరువురి పెద్దలు మార్చి 21న (రెండు నెలల క్రితం )పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో గల రహమత్ ఫంక్షన్ హాల్లో ఘనంగా వివాహం జరిపారు. ఇద్దరూ సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా బెంగళూరు పట్టణములో ఉద్యోగం చేసేవారని,ఇంతలోనే ఆ నవ దంపతుల మధ్య విభేదాలు రావడంతో మనస్తాపానికి గురై ఆదివారం హరీష్ ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. హుటాహుటిన పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు పరీక్షించి జిల్లా కేంద్రంలోని సర్వజన ఆస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడ సీరియస్ గా ఉన్నందున మరింత మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకి తీసుకెళ్లారు. మస్తాపానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి పార్థసారథికి ఆహ్వాన పత్రిక అందజేసిన గ్రామస్తులు



గోరంట్ల,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కోటకమ్మవారి పల్లి పంచాయతీ చొండూరు వాండ్లపల్లి లో సుమారు కోటి రూపాయలతో మరియు మొత్తం గ్రానైట్, తో నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయం ఈనెల 26.4.2025.వ నుండి30.4.2025 వరకు జరిగే శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం మరియు విగ్రహ ప్రాణ ప్రతిష్టకు, ఆహ్వాన పత్రిక అందించి గ్రామస్తులంతా ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు 2014 –2019,వ సంవత్సరంలో శాసనసభ్యులుగా మరియు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ మెంబర్,గా ఉన్న సమయంలో మా ఊరి దేవస్థాన నిర్మాణానికి 8 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకుగాను విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారధిని, ఆహ్వానించామని చొండూరువాండ్లపల్లి గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. గ్రామస్తులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట రాయల్ అరెస్ట్




రొళ్ళ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–
రొళ్ళ మండలం ఎం రాయపురం పంచాయతీలో ఉన్న చర్లపల్లి గ్రామం సరిహద్దు ప్రాంతంలో పేకాట స్థావరాలపై మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, స్థానిక ఎక్సైజ్ వీరాంజనేయులు వారి సిబ్బందితో కలిసి పేకాట శ్రావణ స్థావరాలపై రైడ్ నిర్వహించారు. పేకాటరాయలను పదిమంది పట్టుకొని అరెస్ట్ చేశామని మడకశిర సీఐ రాజకుమార్,స్థానిక ఎస్సై వీరాంజనేయులు అన్నారు. వారి వద్ద నగదును 72 వేల 880 రూపాయల స్వాధీనం చేసుకుందామని వారు అన్నారు. పేకాటరాయలు 10 మందిపై కేసు నమోదు చేయడమైందని వారు తెలిపారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు75 వ జన్మదిన వేడుకలు



రోళ్ళ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
మండల కేంద్రం నందు ఎన్టీఆర్ విగ్రహం దగ్గర మండల టిడిపి అధ్యక్షులు దాసిరెడ్డి,మాజీ జెడ్పిటిసి పాండురంగప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేడుకలకు కేకు కట్ చేసి కార్యకర్తల ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పాండురంగప్ప, మండల అధ్యక్షులు దాసిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల మెచ్చిన ఆదర్శ రాజకీయ ఆదర్శ రాజకీయవేత్త విజనరీ నాయకులు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ జెడ్పిటిసి పాండురంగప్ప,మండల అధ్యక్షులు దాసిరెడ్డి అన్నారు. రానున్న కాలంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని ఆ భగవంతుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉండాలని మనమంతా కోరుకుంటున్నామని వారు అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తల నడుమ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రత్నగిరి మాజీ ఎంపీపీ కృష్ణప్ప, బాలాజీ టిడిపి నాయకులు, గొట్టుకురికి శ్రీనివాసులు, మీసేవ వెంకటేష్, జి.బి.హళ్లి అంగడికుమార్, రోళ్ళ డీలర్ నాగరాజు( అరటిపళ్ళు అంగడి), హుళ్ళి కుంట రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బ దొరిగిళ్ళు గ్రామంలో శివాలయానికి ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ విరాళం

- రూ.10,000 నగదు సహాయంతో శివాలయ నిర్మాణానికి శుభారంభం



ముదిగుబ్బ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
శ్రీశైలం మహాశివుని ఆశీస్సులతో ముదిగుబ్బ మండలంలోని దొరిగిళ్ళు గ్రామంలో నూతన శివాలయం నిర్మాణం ప్రారంభించబోతున్న సందర్భంగా గ్రామంలో ఆనందోల్లాసాలు నెలకొన్నాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి మద్దతుగా ముదిగుబ్బ మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ శ్రీశివాలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.10,000 నగదు విరాళం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి ఆలయాలు ఎంతో అవసరం. భక్తుల సౌకర్యార్థం నిర్మించే ఈ శివాలయం ద్వారా గ్రామస్థులకు ఆధ్యాత్మిక శాంతి లభించనుంది, అని పేర్కొన్నారు.విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన ఆయన, భవిష్యత్తులో అవసరమైతే మరింత సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్‌ను అభినందిస్తూ, ఆయన చేయూతకు కృతజ్ఞతలు తెలిపారు.శివాలయ నిర్మాణానికి గ్రామస్థులు, భక్తులు కూడా పెద్దఎత్తున విరాళాలు ఇవ్వాలని ఆశిస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



అనంతపురం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
ఆర్ట్స్ కళాశాలలో కామర్స్ విభాగంలో 2010-13 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ మురళీధర్, కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి శ్రీరాములు నాయక్, ఉపాధ్యాయులు, మల్లికార్జున, కృష్ణయ్య, లోక్ నాథ్ రెడ్డి, ప్రభాకర్, శ్వేత, జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు. కళాశాలలో ఆనాటి జ్ఞాపకాలను చదివిన అంశాలను గుర్తుచేస్తున్నారు ఉపాధ్యాయులు నేర్పిన విద్య విజ్ఞత అంశాలతోనే ఈనాడు ఉన్నత స్థానాల్లో ఉన్నామని విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను, పూర్వ విద్యార్థులు సన్మానించి జ్ఞాపికలు అందించారు. సందడిగా పూర్వ విద్యార్థులు సినిమా పాటలకు డాన్సులు చేశారు.. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, రాఘవేంద్ర, శ్రీ రెడ్డి, అశోక్, ప్రకాష్, సునీల్, భార్గవి, పల్లవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్నం గ్రామంలో శ్రీ వాసవి దేవస్థానంలో వైకుంఠ సమారాధనలో పాల్గొన్న

- మాజీ ఎమ్మెల్యే పార్థసారధి పాల్గొనుడు
- ముదిగుబ్బ ఎంపీపీ





ముదిగుబ్బ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
కదిరి మండలం పట్నం గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో బీజేపీ కార్యకర్త పవన్ కుమార్ తండ్రి శ్రీ శ్రీకాకుల సుందర రాజు వైకుంఠ సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వర్గీయ సుందర రాజు కి ఘనంగా నివాళులు అర్పించారు.కదిరి నియోజకవర్గానికి చెందిన మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్. పార్థసారధి కూడా ఈ కార్యక్రమంలో హాజరై, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. పలువురు స్థానిక నేతలు, గ్రామ పెద్దలు, బీజేపీ కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు.సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ వైకుంఠ సమారాధన కార్యక్రమం గ్రామస్థులకు ఓ దైవిక అనుభూతిని కలిగించింది. శ్రీ వాసవి దేవస్థాన ప్రాంగణం భక్తులతో నిండిపోగా, కార్యక్రమం ముగింపు నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## తాడిమర్రి లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

- ధర్మవరం సంద రాఘవ ఆధ్వర్యంలో అన్నదానం



తాడిమర్రి,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
తెలుగు దేశం పార్టీనాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తాడి మర్రి లో ఘనంగా జరిగాయి.మెయిన్ బజారు లో జరిగిన వేడుకల్లో వేదికను ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి జై చంద్రబాబు అంటూ నినాదలు చేసారు. మండల టిడిపి కన్వీనర్ కూచి రాము టీఎన్టీయూసీ ఉపాధ్యక్షులు ముంటి మడుగు హర్ష మాజి టిడిపి కన్వీనర్ రాజశేఖర్. నిడిగల్లు సర్పంచ్ భూషణ్. అశ్వర్త్ పిన్నదరి సర్పంచ్ విశ్వనాథ్ఆత్మకూరు బీసీసీల్ ముసుగు శ్రీనివాసులు బాబు.గణేష్ మురళిగౌడు. భాస్కరగౌడు.పక్కి రారెడ్డి. స్టు డియో రామ్మోహన్.పిన్నదరి మాజీ సర్పంచ్ కేశవనారాయణ పలుగ్రామాలనుచి అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నగ ధర్మవరం తెలుగు దేశం నాయకుడు సంధ్యా రాఘవ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

- చంద్రబాబు తరానికి ఒక్కరే : మాజీ ఎంపీటీసీ మంగళ రాము



అనంతపురం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
చంద్రబాబు లాంటి మహా నేత తరానికి ఒక్కరే పుడతారని , రాజకీయ దక్షత కలిగిన మహానేత, పేదల పెన్నిధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని మాజీ ఎంపీటీసీ మంగల రాము అన్నారు ఆయన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అనంతపూరం రూరల్ చిన్నంపల్లి గ్రామపంచాయతీ పరిటాల రవీంద్ర నగర్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశపెట్టి అవలంబించే సంక్షేమ పథకాలు వన్నె తెస్తాయని, ఎన్నో సవాళ్లు సంక్షోభాలు, సమస్యలు ఎదుర్కొని తన రాజకీయ చాతుర్యంతో ఎన్నో విజయాలను సొంతం చేసుకునే సత్తా కలిగిన మహానేత చంద్రబాబు నాయుడుని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ మంచి సిఎం పేరొందారు. పేదరిక నిర్మూలన, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధిగా సీఎం చంద్రబాబు నాయుడు నిలిచారని ఇలాంటి మంచి సీఎం దొరకడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నంపల్లి గ్రామ పంచాయతీలో పరిటాల రవీంద్ర నగర్ లో ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ



గోరంట్ల,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
పెనుకొండ పట్టణంలోని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత బీబీ క్యా%శీ%పు కార్యాలయంవద్ద ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు 11 లక్షల 90 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసామని అందులో భాగంగా.రొద్దం మండలం కలిపి గ్రామానికి చెందిన మహేంద్ర కు 1,20,695 పెద్దామంతురు గ్రామంకు చెందిన మనోజ్ కుమార్ కు 3,02,382 శేషాపురం కిరణ్ కుమార్ కు 35,000
పరిగి మండలం పాత్ర గాని పల్లి అలివేలమ్మ కు 10,000 రూపాయలు ,ఊటుకూరు దాసరి శంకరప్పకు 31,192 రూపాయలు.
పెనుకొండ మండలంగుట్టూరు మాజీ సర్పంచ్ %ఖ% సుబ్బరాయుడు 3,41,727 రూపాయలు. ఆడదాకులపల్లి కంసల కవితకు 35,000 వేల రూపాయలు గోరంట్లకు చెందిన బి సాయి 52,500 డి సాకమ్మకు 78,213 గంగంపల్లి చింతకాయల పావనీ 25,000 రూపాయల చెక్కును సోమందేపల్లి మండలం ఛాలకూరు సుజాతమ్మకు 65,000 వేల రూపాయలు ఓబుల దేవరపల్లి ఈడిగ రేణుకకు 13,000 బ్రాహ్మణపల్లి ఫక్రుద్దీన్ 20,227 సోమందేపల్లి సుధామణి 25,541 రూపాయల చెక్కులను మంత్రి సవితమ్మ ఆయా మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తల సమావేశంలో వారి కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు .ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా %జవీ=ఖీ% నిధులు అందిస్తున్నామన్నారు.
మీ కుటుంబానికి ఆసరాగా... ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతావాది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, బాధిత కుటుంబాల తరపున సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముదిగుబ్బలో చంద్రబాబు 75వ జయంతి వేడుకలు వైభవంగా

- బైక్ ర్యాలీ,కేక్ కటింగ్,అన్నదానంతో సేవా పర్వం
- చంద్రబాబు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఫ్రూట్స్, బిస్కెట్లు పంపిణీ







ముదిగుబ్బ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వైభవంగా సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు ముదిగుబ్బ బస్టాండ్ వద్ద కేక్ కట్‌తో ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరై ఘనంగా పాల్గొన్నారు.తరువాత బైక్ ర్యాలీ నిర్వహించి, మరియు కస్తూరిబా బాలికల పాఠశాల వరకు వెళ్లి, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి ఫ్రూట్స్ మరియు బిస్కెట్లు పంపిణీ చేశారు. చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిచింది.ఇదేక్రమంలో రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంగణంలో ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుంచి విశేష ఆదరణ పొందింది. చంద్రబాబు సేవా ధోరణికి ఇది ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది.ఈ కార్యక్రమాల్లో మండల కన్వీనర్ కర్ణం ప్రభాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, సీనియర్ నాయకుడు చిన్నగాని నరసింహ యాదవ్, కోన రవి, మండల ఉపాధ్యక్షులు చిన్నగాని కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, తుమ్మల సూరి, కోట్ల బాబి, కనుమ చంద్ర సూర్యశేఖర్, ఐటిడిపి రాజు, హేమలత బాయి, టిడిపి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.వైభవంగా సాగిన ఈ వేడుకలు ప్రజల్లో మంచి స్పందన కలిగించాయి. చంద్రబాబు నాయకత్వం పట్ల విశ్వాసం మరింత బలపడిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు

- ఘనంగా దార్శనికుడి జన్మదిన వేడుకలు

నల్లచెరువు,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
విజనరీ గల లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి,తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఒకే ఒక్క నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని పేర్కొన్నారు.నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నో విజయాలు సాధించారన్నారు.ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. ప్రజల నాడిని పసిగట్టగల నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు.రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం ఆయన వంటి దార్శనికుడికే సాధ్యమని కొనియాడారు.రాష్ట్రం కోసం,రాష్ట్ర ప్రజల ప్రగతి కోసం తమ వయసును సైతం లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడుతున్న నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. ఇటువంటి పుట్టిన రోజులు వేడుకలు ఆయన మరెన్నో జరుపుకోవాలని,ఆయురారోగ్యాలు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మండల తెదేపా సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్, బషీర్ అహ్మద్,దాదేం శివారెడ్డి, మాజీ ఎంపీపీ తాటిచెర్ల బాబు సాబ్, మాజీ జడ్పిటిసి సభ్యుడు నాగభూషణ్ నాయుడు,అశ్వర్థ నాయుడు,అంజనప్ప,జెక్క లక్ష్మీనారాయణ,దేవళం వర్థి వేణుగోపాల్, గుత్తి చంద్ర, గుత్తా ప్రసాద్, సతీష్, ప్రభాకర్ నాయుడు, తదితర తెలుగుదేశం పార్టీ మండల గ్రామస్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జకీవుల్లా మరణంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి

- నిన్నటి వరకు కలిసే కార్యక్రమాల్లో పాల్గొన్నాం
- ఇంతలోనే ఒక మంచి నాయకున్ని కోల్పోవాల్సి వస్తుందనుకోలేదు
- జకీవుల్లా మరణం పార్టీకి తీరని లోటు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
నిన్నటి వరకు కలిసే కార్యక్రమాల్లో పాల్గొన్నాం ఇంతలోనే ఇంత ఘోరం జరుగుతుందని ఊహించలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు జకీవుల్లా గుండెపోటుతో మరణించడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నానన్నారు. ఇటీవల ఒక కార్యక్రమంలో ఇద్దరం కలిసి తెలుగుదేశం పార్టీ విషయాల గురించి చర్చించుకున్నామని గుర్తు చేసుకున్నారు. అర్బన్ నియోజకవర్గంతో పాటు జిల్లా టీడీపీకి జకీవుల్లా చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన మరణం తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు. జకీవుల్లో తనకు ఎప్పటి నుంచే తెలిసినప్పటికీ ఎన్నికల ముందు నుంచి మా స్నేహం బలపడిందన్నారు. ఎన్నికల్లో తన గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారన్నారు. అలాంటి నాయకుడు ఇంత తొందరగా దూరమవుతారని ఊహించలేదన్నారు. జకీవుల్లా తండ్రి సైఫుల్లాతో పాటు ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మా దైవం చంద్రబాబు ఎప్పుడూ నవ యువకుడే.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- అనంతపురం నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో చంద్రన్న జన్మదిన వేడుకలు
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్
- 75అడుగుల చంద్రబాబు కటౌట్ కు పాలాభిషేకం
- 75కిలో కేక్ కట్ చేసి సంబరాలు
- గల్లీ నుంచి ఢిల్లీ దాకా చంద్రన్న క్రేజ్ ఏంటో కనిపిస్తోంది..ఎమ్మెల్యే దగ్గుపాటి
- కార్యకర్తలు, నాయకుల ఆత్మస్థైర్యమే నారా లోకేష్



అనంతపురం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-
అనంతపురం అర్బన్ నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎప్పుడూ లేని విధంగా, కనివిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక పండుగ వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో వేడుకలను ప్రారంభించారు. అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు స్వయంగా బైక్ నడిపారు. ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ కూడా ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ వద్ద చంద్రబాబు భారీ కటౌట్ కు క్రేన్ సాయంతో పాలాభిషేకం చేశారు. అలాగే 75 కిలోల కేకును కూడా కట్ చేశారు. వేలాదిగా టిడిపి నాయకులు ఈ వేడుకల్లో పాల్గొనడంతో ఒక సందడి వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ చంద్రబాబు మాకు దైవం లాంటి వ్యక్తి అని ఆయన ఎప్పుడూ నవ యువకుడిలా పని చేస్తుంటారని అన్నారు. టిడిపిని స్థాపించి ఎన్టీఆర్ దేవుడయ్యారని అదే పార్టీని తన భుజ స్కందాల మీద మోస్తూ చంద్రబాబు కూడా దేవుడయ్యారన్నారు. ఒక దైవానికి తప్ప ఇంతటి ఆరాధన అభిమానం మరెవరికి ఉండవన్నారు. ఆయన విదేశాల్లో ఉన్నా ఒక తిరునాళ్ల తరహాలో జన్మదిన వేడుకలు గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరుగుతున్నాయన్నారు. గతంలో అర్బన్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నేను ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు నాయకుల ఆత్మస్థైరమే నారా లోకేష్ అని ఆయన ప్రోత్సాహంతోనే కోటి సభ్యత్వాలు చేసినట్లు వివరించారు. మరోవైపు ఎంఎస్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు నిత్య పోరాట యోధుడని ఆయన వేసిన అభివృద్ధి, సంక్షేమ బాటలు రాజకీయాల్లో ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED AND OWNED BY B.JAVEED BASHA printed at M/s Aliya Publcation, #7-235-A Maniyar Street, Near Main bazar, Tadipairi - 515411, Anantapuram District , Andhra pradesh Published at M/S Aliya Publications.# 7-235-A. Maniyar Sreet.Near Main bazar. Tadpatri - 515411. Anantapuram District. Andhra pradesh 515411
Editior B.JAVEED BASHA RNI.NO : APTEL/2022/90211 Cell: 8330922220 Email: akshratimes@gmal.com